క్లుప్తంగా

వైభవంగా వరాహ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం



సింగరాయకొండలో స్వామి వారి కళ్యాణోత్సవంలో మంత్రి సురేష్

సింగరాయకొండ(మర్రిపూడి): సింగరాయకొండ మండల కేంద్రంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో శుక్రవారం రాత్రి వరాహ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పూజల్లో పాల్గొన్నారు. పామర్తి మాధవరావు, సామంతుల రవికుమార్‌రెడ్డి, పి.కృష్ణవేణి, కొత్తూరి శ్రీ రంగనాయకులు పాల్గొన్నారు.

వైద్య సేవలు సద్వినియోగం చేసుకోండి

హనుమంతునిపాడు: ప్రభుత్వం 104 వాహనం ద్వారా అందించే ఇంటింటికీ ఫ్యామిలీ డాక్టర్ వైద్య సేవలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ ఆర్ సందీప్ అన్నారు. శుక్రవారం మిట్టపాలెంలో వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. డాక్టర్ సందీప్, ఆరోగ్య సిబ్బంది. ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సేవ సురక్ష సంస్కార్ ఆశయాల సాధనే లక్ష్యం

పామూరు: సేవ సురక్ష సంస్కార్ ఆశయాల సాధనే భజరంగ్‌దళ్ ఆశయమని భజరంగ్‌దళ్ రాష్ట్ర కన్వీనర్ టి.ప్రతాప్‌రెడ్డి అన్నారు. స్థానిక మదన వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం భజరంగ్ దళ్ సమావేశం జరిగింది. ఈసందర్భంగా మండల నూతన కమిటీ కన్వీనర్‌గా పామూరుకు చెందిన జమకాల నరేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బ్రహ్మానందరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే చర్యలు



టంగుటూరులో పోలింగ్ కేంద్రాలను సందర్శిస్తున్న సీఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్సై నాగేశ్వరరావు

టంగుటూరు: ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో రౌడీ షీటర్లు అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని సింగరాయకొండ సీఐ దాచేపల్లి రంగనాథ్ హెచ్చరించారు. టంగుటూరులో ఉన్న రౌడీ షీటర్లు ఇళ్లను సీఐ దాచేపల్లి రంగనాథ్, ఎస్సై నాగేశ్వరరావు శుక్రవారం సందర్శించారు. ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని కౌన్సెలింగ్ ఇచ్చారు. అనంతరం వివిధ పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు.

ఆయుష్మాన్ భారత్ కార్డులు పంపిణీ చేయాలి

హనుమంతునిపాడు: ఆయుష్మాన్ భారత్ కార్డులను త్వరతగతిన పంపిణీ చేయాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ కేవీ క్రిష్ణారావు అన్నారు. శుక్రవారం హనుమంతునిపాడు సచివాలయ పరిధిలో కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. 14 గ్రామ సచివాలయ పరిధిలో 6336 కార్డులు వచ్చాయన్నారు. ఇప్పటి వరకు 231 మాత్రమే పంపిణీ చేశారన్నారు. ఈఓఆర్డీ షేక్ షరీఫ్, కార్యదర్శి బ్రహ్మచారి, వలంటీర్లు పాల్గొన్నారు.

మాలకొండ బహిరంగ పాట ఆదాయం రూ.2,53,000



వేలంపాట నిర్వహిస్తున్న ఆలయ అధికారులు

వలేటివారిపాలెం: మండలంలోని మాలకొండలో వెలసి ఉన్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం కల్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన బహిరంగ వేలంపాటలో రూ.2,53,000 ఆదాయం వచ్చినట్లు ఆలయ డిప్యూటీ కమిషనర్ కేబీ శ్రీనివాసరావు తెలిపారు. వేలంపాటలో భాగంగా 7 ఐటమ్‌లకు వేలం నిర్వహించగా 4 వేలం పాటలు జరిగినట్లు ఆయన తెలిపారు. వాహన పార్కింగ్ హక్కు రూ.26,05,000కు, చీరలు, జాకెట్లు, బ్యాగ్‌లు భద్రపరుచుటకు హక్కు రూ.24,15,000కు, దక్కించుకున్నట్లు ఈఓ తెలిపారు.

పురుగు మందు తాగి మహిళ ఆత్మహత్య

పీసీపల్లి: పురుగు మందు త్రాగి మహిళ ఆత్మహత్య చేసుకుంటున్న శుక్రవారం జరిగింది. వివరాల్లోకి వెళితే.. తురకపల్లి గ్రామంలో బైరబోయిన గురులక్ష్మి (38) భర్త తిరుపతయ్యతో తరచూ వాగ్వాదానికి దిగేది. ఈ నేపథ్యంలో గురువారం భర్త తో గొడవపడడంతో పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. మెరుగైన వైద్యం కోసం ఒంగోలు తరలించి వైద్యం చేయిస్తుండగా ఆమె శుక్రవారం మరణించింది.

ప్రభుత్వ పాఠశాలలు పేదలకు వరం



పామూరు: బహుమతులు అందిస్తున్న వైఎస్సార్ సీపీ సమన్వయకర్త డాక్టర్ దద్దాల, నాయకులు

పామూరు: ప్రభుత్వ పాఠశాలలు పేద విద్యార్థులకు వరంలాంటివని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని వాటి సాధన దిశగా చదివి, రానున్న పది పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించాలని వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ అన్నారు. స్థానిక జీహెచ్ఎస్ వార్షికోత్సవం, 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం శుక్రవారం పాఠశాల హెచ్ఎం యం.రామస్వామి, పీఎంసీ కమిటీ చైర్మన్ ఓగూరి తులసి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇష్టంతో కష్టపడి చదవాలని తద్వారా భవిష్యత్ బంగారుబాటగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. నాడు– నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను ఆధునికీకరించి కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దారన్నారు. అమ్మఒడి, జగనన్న విద్యాకానుక, గోరుముద్ద, విద్యాదీవెన, వసతి దీవెన పథకాలతో పేదవిద్యార్థులకు బాసటగా నిలిచారన్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్ చాంద్ బాషా, వైస్ ఎంపీపీ యేసురత్నం, కోఆప్షన్ నాయబ్ రసూల్, హెచ్ఎం రామస్వామి, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లూరి రామిరెడ్డి, అంబటి కొండారెడ్డి, గట్లా విజయభాస్కర్ రెడ్డి, యం.కస్తూరిరెడ్డి, యాటా రాఘవేంద్ర, డాక్టర్ షేక్ నాయబ్ రసూల్, పీఎంసీ చైర్మన్ ఓగూరి తులసి, ఏడుకొండలు, ఇర్రి కృష్ణారెడ్డి, జె.గోవిందయ్య, యం.అనంతరెడ్డి, దారపనేని కొండబాబు, దేవనబోయిన సుబ్బయ్య, పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, ఎ.సత్యం రెడ్డి, కె.వెంకటరత్నం, సలీం, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, మూలె గోపాల్‌రెడ్డి, సూరిపోగు మాల్యాద్రి, షేక్ హాజీగౌస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పార్టీ కార్యకర్తలకు నివాళులర్పించిన దద్దాల

కనిగిరి రూరల్: అనారోగ్యంతో మృతి చెందిన పలువురు పార్టీ కార్యకర్తల భౌతిక కాయాలను శుక్రవారం వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్ సందర్శించి నివాళులర్పించారు. పట్టణంలోని 8వ వార్డుకు చెందిన మాజీ ఎంపీటీసీ జిలాని తమ్ముడు, మైనార్టీ నాయకుడు, బూత్ కన్వీనర్ ఎస్కే ఖాజా మస్తాన్ షరీఫ్ (బుజ్జి బా) భౌతికాయాన్ని సందర్శించారు. అలాగే ఇందిరా కాలనీలోని కొమ్మిరెడ్డి కొండయ్య కుమారుడు కొమ్మిరెడ్డి సాయి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి(బన్నీ), మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, ఎస్కే షఫీ ఆజాద్, చింతం శ్రీనివాసుల యాదవ్, షఫీ, సయ్యద్ నాయబ్ రసూల్, ఫయాజ్, సిరుపగోవర్ధన్ రెడ్డి, దాదిరెడ్డి మాలకొండారెడ్డి, నర్సారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, ఖాశింసా, కంటు గురవయ్య, జానీ, మదార్‌వలి, కౌన్సిలర్లున్నారు.

వైఎస్సార్ సీపీకి అండగా నిలవాలి



పామూరు: మాట్లాడుతున్న డాక్టర్ దద్దాల



ఎస్కే బుజ్జీబా భౌతిక కాయానికి నివాళులర్పిస్తున్న దద్దాల నారాయణ యాదవ్

పామూరు: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సోదరులంతా వైఎస్సార్ సీపీకి అండగా నిలిచి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోమారు సీఎం చేసేందుకు సహకరించాలని పార్టీ కనిగిరి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. శుక్రవారం స్థానిక ఆంధ్రప్రదేశ్ దళిత రైతు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంఘం కార్యాలయానికి వచ్చిన ఆయన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు గుంటగాని పేతురు ఇతర నాయకులతో మాట్లాడారు. పార్టీ నాయకులు రామిరెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ చాంద్ బాషా, కనిగిరి జెడ్పీటీసీ యం.కస్తూరిరెడ్డి, అంబటి కొండారెడ్డి, గట్లా విజయ భాస్కర్‌రెడ్డి, సూరిపోగు మాల్యాద్రి, కె.వెంకటరత్నం, అనంతరెడ్డి, సలీం పాల్గొన్నారు.



కనిగిరి: ప్రత్యేక పూజల్లో దద్దాల నారాయణ యాదవ్, పార్టీ శ్రేణులు

ఘనంగా రథసప్తమి వేడుకలు

కనిగిరి రూరల్: రథ సప్తమి వేడుకలను శుక్రవారం కనిగిరిలో వైభంగా నిర్వహించారు. స్థానిక వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్, పీడీసీసీబీ చైర్మన్ వైఎం ప్రసాద్‌రెడ్డి (బన్నీ), మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్, జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు బసిరెడ్డి పిచ్చిరెడ్డి, సిద్దారెడ్డి, వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, కటికల వెంకట రత్నం, గోవర్ధన్ రెడ్డి, పిల్లి లక్ష్మీ నారాయణరెడ్డి, శ్రీహరిరెడ్డి, చింతం శ్రీను, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కాసుల గురవయ్య యాదవ్, కత్తి యాదవ్, మాలీ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. వెంకటేశ్వరస్వామి దేవస్థానం నుంచి ఏడు వాహనాల్లో గ్రామోత్సవం జరిగింది. గోనుగుంట గోపాల నార్లపాటి సాంబ, దేవకి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

సీఎస్‌పురం (పామూరు): మాఘశుద్ధ సప్తమి రథ సప్తమి (సూర్యజయంతి) వేడుకలు మండల కేంద్రమైన సీఎస్‌పురంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ప్రఖ్యాత పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో నారాయణస్వామి, శ్రీదేవి, భూదేవి సమేత విష్ణుమూర్తి స్వామివారి ఉత్సవమూర్తులకు విశిష్టపూజలు నిర్వహించారు. అయ్యలూరివారిపల్లె తిరుమలనాథ స్వామి ఆలయంలో శ్రీదేవి, భూదేవి సమేత తిరుమలనాథస్వామి వారి మూల విగ్రహమూర్తులకు అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవస్థాన కమిటీ కొమ్మినేని చిన్న ఆదినారాయణ, ఈవో జి.రమణారెడ్డి తీర్థప్రసాదాలు అందజేశారు.



మిట్టపాలెంలో రథోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

18న వైఎస్సార్ ఆర్చి ప్రారంభోత్సవం

సింగరాయకొండ: వైఎస్సార్ సీపీ రాష్ట్ర వైద్య విభాగం అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్ రెడ్డి సొంత నిధులు సుమారు రూ.60 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ ఆర్చి, వైఎస్సార్ విగ్రహాల ఆవిష్కరణ ఆదివారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ పేర్కొన్నారు. సింగరాయకొండ మండల కేంద్రంలోని గంజివారి కళ్యాణ మండపంలో శుక్రవారం రాత్రి వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మంత్రి సురేష్ మాట్లాడుతూ.. ఈ ఆర్చి ప్రారంభోత్సవానికి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, పార్టీ రీజనల్ కోఆర్డినేటర్ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొంటారన్నారు. సింగరాయకొండ మండల కేంద్రం నియోజకవర్గానికి గుండె లాంటిదన్నారు. సింగరాయకొండ మండలాన్ని టీడీపీ హయాంలో చిన్నచూపు చూశారని విమర్శించారు. సింగరాయకొండలో 5 ఎకరాల స్థలం ఉంటే పార్కు నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మేజర్ మున్సిపాలిటీగా అభివృద్ధి కావడానికి అన్ని అర్హతలు సింగరాయకొండకు ఉన్నాయని వివరించారు. నియోజకవర్గంలో బోర్లు, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నానని వివరించారు. పార్టీ వైద్య విభాగం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి, మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి, ఎంపీపీ కట్టా శోభారాణి, రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి యన్నాబత్తిన చిన్నా, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి చుక్కా కిరణ్‌కుమార్, షేక్ పటేల్, షేక్ సలీంబాషా, ఎంపీటీసీలు గోళ్లమూడి అశోక్‌రెడ్డి, ఏపూరి శ్రీనివాసులు, షేక్ నౌషాద్, యన్నాబత్తిన కార్తీక్, చిరుమామిళ్ల వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



సింగరాయకొండలో పార్టీ కార్యకర్తలతో మాట్లాడుతున్న మంత్రి సురేష్

జగనన్న ఆరోగ్య సురక్షతో మెరుగైన సేవలు



శానంపూడిలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న ప్రజలు



వావిలేటిపాడులో మందులు పంపిణీ చేస్తున్న మదన మనోహరరావు



టంగుటూరులో పరీక్షలు చేస్తున్న డాక్టర్ బాలాజీ అశోక్

పామూరు: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష పథకంతో పేదలందరికీ అందుబాటులోనే మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి వచ్చియని డాక్టర్ దాసరి హరిబాబు, ఈవోపీఆర్డీ కేఎల్ శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని లక్ష్మీనరసాపురం ఎంపీయూపీ పాఠశాలలో శుక్రవారం సర్పంచ్ మన్నేపల్లి విజయశేఖర్ అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష- 2 మెడికల్ క్యాంప్ నిర్వహించారు. వేముల రాంబాబు, వెల్ఫేర్ అసిస్టెంట్ మస్తాన్, హెచ్ఈవోలు పెరుగు శ్రీధర్, నారాయణమ్మ, డీఈవో రాజమోహన్, పి.శ్రీకాంత్ పాల్గొన్నారు.

పీసీపల్లి: పేదలకు వైద్యం భారం కాకూడదనే ఉద్దేశంతో ఏపీ ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టిందని ఎంపీడీఓ రమణారెడ్డి తెలిపారు. చినవరిమడుగు వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు ఉండేల మంజుల, వీరాంజనేయ నాయక్, కిరణ్ కుమార్ సెక్రటరీలు ఎస్. విశ్వరూపాచారి పాల్గొన్నారు.

లింగసముద్రం: జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు అత్యాధునిక వైద్యం అందిస్తున్నట్లు ఎంపీడీఓ శేషుబాబు, పీహెచ్‌సీ వైద్యాధికారి రమేష్ అన్నారు. శుక్రవారం ముత్యాలపాడు సచివాలయం పరిధిలో మందులు పంపిణీ చేశారు. డాక్టర్ అనూరాధ, డాక్టర్ కళ్యాణ్‌కుమార్, డాక్టర్ నాగమణి, సీహెచ్ఓ జి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

సింగరాయకొండ (మర్రిపూడి): సింగరాయకొండ మండలం శానంపూడి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో శుక్రవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో 328 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు డాక్టర్ చైతన్య కృష్ణ తెలిపారు. సర్పంచ్ బల్లెకూర బ్రహ్మయ్య, డాక్టర్లు రాఘవేంద్రసాయి, కావ్య, ఈఓ సాంబశివరావు, అడకా శ్రీరాములు, పంతగాని నరశింహారావు, ఎస్. బాలకోటయ్య పాల్గొన్నారు.

జరుగుమల్లి: ఎంపీడీఓ కె. జలజాక్షివావిలేటిపాడు మండల పరిషత్ పాఠశాలలో మాట్లాడారు. మండల పార్టీ అధ్యక్షుడు బత్తిన మదన మనోహరరావు, డాక్టర్లు ఫిరోజ్, కుమార్ వర్మ, రాజ్‌కుమార్, కావ్య శ్రీ, వెంకటేశ్వరరావు సేవలు అందించారు. సర్పంచ్ పాలేటి వెంకటరత్నం, పాలేటి రవి పాల్గొన్నారు.



లక్ష్మీనరసాపురంలో మెడికల్ కిట్లను అందజేస్తున్న ఈవోపీఆర్డీ, సర్పంచ్, డాక్టర్లు

టంగుటూరు: డాక్టర్ బాలాజీ అశోక్ ఆధ్వర్యంలో 280 మందికి వైద్య పరీక్షలు చేశారు. రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, ఎంపీటీసీ కొమ్ము ప్రభుదాసు, వైద్యులు ఎం. ఆనంద్, సీహెచ్ రత్తయ్య, జె. సంధ్య మాధవి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కష్టపడి చదివితే నూరుశాతం ఫలితాలు



మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్‌ను సన్మానిస్తున్న దృశ్యం



సీఎస్‌పురం జెడ్పీహెచ్ఎస్‌లో డాన్స్ చేస్తున్న విద్యార్థులు



పీసీపల్లి: నృత్యాలు ప్రదర్శిస్తున్న విద్యార్థినులు

సీఎస్‌పురం (పామూరు): విద్యార్థులు కష్టపడి ఇష్టంతో చదివితే వచ్చే నూరుశాతం ఫలితాల సాధిస్తారని మండల విద్యాశాఖాధికారి జె.ప్రసాదరావు అన్నారు. స్థానిక జెడ్పీహెచ్ఎస్ వార్షికోత్సవ, 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం శుక్రవారం పాఠశాల హెచ్ఎం షేక్.ఖాదరున్నీసా బేగం అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సీఆర్‌పీ వల్లంశెట్టి సతీష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పీసీపల్లి: విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు పదో తరగతి తొలిమెట్టు లాంటిదని ఎంఈఓలు సంజీవ్, శ్రీనివాసాచారి పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నేరేడుపల్లి జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. హెచ్ఎంలు సుబ్రహ్మణ్యం, పోతులూరయ్య, ఆంజనేయులు, కోలాటం మాస్టర్ వంజా శ్రీను, ఉప్పు నాగేశ్వరరావు ఉన్నారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సం

కనిగిరి రూరల్: విద్యార్థులు క్రమశిక్షణతో, ఉన్నత లక్ష్యంతో ముందుకు సాగాలని మున్సిపల్ చైర్మన్ ఎస్కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో పాఠశాల 65వ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా హెచ్ఎం కలువ విజయలక్ష్మీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంఈఓల సంఘం జిల్లా కార్యదర్శి దేవిరెడ్డి రామిరెడ్డి, ఎంఈఓ నారాయణరెడ్డి మాట్లాడారు. వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందచేశారు. అనంతరం చైర్మన్ గఫార్‌ను సన్మానించారు. ఎమ్మెస్సార్ కళాశాల ప్రిన్సిపాల్ టి. వెంకటరెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ అనంత లక్ష్మి, ఉపాధ్యాయులు టి. రమణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, సత్య గోపాల్, పి. సుశీల, దిల్షాద్, ఆదిలక్ష్మీ, అలివేలమ్మ పాల్గొన్నారు.

క్రియా యోగ, ధ్యాన దీక్షతో రుగ్మతలు దూరం



ధ్యానంపై వివరిస్తున్న సీనియర్ ట్రైనర్ శ్రీవాణి

పామూరు: సంపూర్ణ క్రియా యోగ, ధ్యాన దీక్షతో రుగ్మతలు దూరం చేయవచ్చని బళ్లారికి చెందిన ధ్యాన సీనియర్ మాస్టర్ ట్రైనర్ శ్రీవాణి అన్నారు. స్థానిక శ్రీపత్రిసాయి పిరమిడ్ ధ్యానకేంద్రంలో శుక్రవారం సంధి, ధ్యాన, క్రియాయోగ దీక్ష సాధనపై ధ్యానపరులకు అవగాహన కార్యక్రమం జరిగింది. వీటి ద్వారా మానసిక, బుద్ధిపరమైన, జ్ఞాన పరమైన, ఆధ్యాత్మిక పరమైన రుగ్మతలు దూరమవుతాయని తద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చన్నారు. అదేవిధంగా ధ్యానస్థితిలో సాధన చేస్తూ ఆలోచనారహిత స్థితి (శూన్యస్థితి) పొందడం సాధ్యపడుతుందన్నారు. తద్వారా ప్రశాంతత, ఆనందం, మన మనస్సు నుంచి విడుదల, భావోద్వేగాల నుంచి విడుదల పొంది పరమానందానికి దారి చూపుతుందన్నారు. పిరమిడ్ నిర్వాహకులు పందిటి అల్లూరయ్య, పి.తిరుపతిరెడ్డి, జి.నారాయణరెడ్డి, సోమిశెట్టి మాల్యాద్రి, పిచ్చిరెడ్డి, వాణి, సౌభాగ్యమ్మ, పుష్ప పాల్గొన్నారు.

నిరాధారమైన ఆరోపణలు తగవు



మాట్లాడూతున్న రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు

టంగుటూరు: జనసేన పార్టీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి అని చెప్పుకొనే కనపర్తి మనోజ్ కుమార్.. ఇళ్ల పట్టాల అవినీతి జరిగింది అంటూ తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నారని రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం మాట్లాడారు. తాను గత 30 సంవత్సరాలుగా రాజకీయాల్లో నిబద్ధతతో పని చేస్తున్నానని.. అందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి రాష్ట్ర ఎంబీసీ డైరెక్టర్‌గా నియమించారన్నారు. కనపర్తి మనోజ్ కుమార్ పొన్నలూరు మండలంలో అనేక మంది దగ్గర ఉద్యోగాలు ఇప్పిస్తామని, లోన్లు ఇప్పిస్తామన డబ్బులు దండుకున్నారన్నారు. ఇళ్ల పట్టాల పంపిణీలో రెవెన్యూ అధికారులకు సంబంధించిన అంశమని.. దానితో తనకు ఏమి సంబంధం అని ప్రశ్నించారు. కనపర్తి మనోజ్ కుమార్‌పై చర్యలు తీసుకునే విధంగా టంగుటూరు పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేస్తానన్నారు. జిల్లా బీసీ సెల్ సెక్రటరీ సన్నీరు వీరనారాయణ, ఎంపీటీసీ కొమ్ము ప్రభుదాసు, నాయకులు అలెగ్జాండర్, మాధవ, అనిల్, కిరణ్, కుమారి, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరికలు

వెలిగండ్ల: టీడీపీ రాక్షస పాలన నచ్చక ఆ పార్టీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి వలసలు ఊపందుకున్నాయి. మండలంలోని హుస్సేన్‌పురం గ్రామ పంచాయతీ బొంతగుంట్లపల్లి గ్రామానికి చెందిన 44 కుటుంబాల శుక్రవారం రాత్రి టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరాయి. వైఎస్సార్ సీపీలో చేరిన బద్దిపూడి వెంగయ్య, కంచర్ల ఆదాము, వేసిపోగు వెలుగొండయ్య, కంచర్ల జయరావు, కంచర్ల ప్రభాకర్, కంచర్ల మరియమ్మ, కంచర్ల రంగయ్య, యంచర్ల ఆశీర్వాదం, కంచర్ల దావీదు, బద్దిపూడి ఏసేబు, బద్దిపూడి దేవసహాయం, బద్దిపూడి చిన్న గురవయ్య, బద్దిపూడి ప్రభుదాసు, బద్దిపూడి రామయ్య, వేసిపోగు సుధాకర్, కంచర్ల అహరోనులను వైఎస్సార్ సీపీ కందువాకప్పి నియోజకవర్గ ఇన్‌చార్జ్ దద్దాల నారాయణ యాదవ్ పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పీటీసీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ దేవిరెడ్డి జనార్ధన్ రెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు టి. దేవసహాయం, వై. నాగూర్ యాదవ్, చిలకల నారాయణరెడ్డి, ఉండేల చిన వెంకటరెడ్డి, ఆవుల నారాయణరెడ్డి, పిల్లి లక్ష్మీనారాయణ, మండల పార్టీ కన్వీనర్ గజ్జల వెంకటరెడ్డి, ఎస్సీసెల్ నాయకులు కటికల వెంకటరత్నం, కనిగిరి జెడ్పీటీసీ కస్తూరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బొంతగుంటపల్లిలో పార్టీలోకి ఆహ్వానిస్తున్న దద్దాల నారాయణయాదవ్

టీఆర్ఆర్ కళాశాలను సందర్శించిన న్యాక్ బృందం

కందుకూరు రూరల్: స్థానిక టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను న్యాక్ బృందం ఈ నెల 14, 15వ తేదీల్లో సందర్శించారు. గతేడాది జరిగిన న్యాక్ అసెస్మెంట్‌లో తక్కువ గ్రేడింగ్ (ఏ++)రావడంతో కళాశాల అప్పీలుకు వెళ్లింది. తర్వాత న్యాక్ వారు నూతన బృందంతో రీ అసెస్మెంట్‌కు ఆదేశించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రవికుమార్ శుక్రవారం తెలిపారు. ప్రస్తుతం న్యాక్ బృందానికి చైర్మన్‌గా ప్రొఫెసర్ జానీజోష్ (డాన్ బాస్కో యూనివర్సిటీ అస్సాం), మెంబర్ కో ఆర్డినేటర్‌గా ప్రొఫెసర్ డీఎం.ఖందారే (మరాట్వాడ యూనివర్సిటీ, నాందేడ్, మహారాష్ట్ర), బృంద సభ్యులుగా ఎం.మొహమ్మద్ మీరన్ (హౌడియా అటానమస్ కాలేజ్, తేని, తమిళనాడు) వచ్చినట్లు తెలిపారు. రెండు రోజుల సందర్శనలో భాగంగా కళాశాలలో విద్యార్థులకు బోధన, వసతులు, అధ్యాపకుల పరిశోధన, ఐదు సంవత్సరాల కాలంలో వివిధ రంగాల్లో సాధించిన అభివృద్ధిని, విజయాలను, ఉన్నత విద్యా సంస్కరణలను, పీపీటీ ద్వారా ప్రిన్సిపాల్ కూలంకషంగా వివరించారు. ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ పి.రాజగోపాల్‌బాబు పలు విషయాలు వివరించారు. పరిశీలన నివేదికను ఉన్నతాధికారులకు పంపించామని పది రోజుల్లో ఫలితం వస్తుందని బృందం తెలిపిందన్నారు.



కళాశాలను సందర్శిస్తున్న న్యాక్ బృందం

రాయితీపై వ్యవసాయ పనిముట్లు



హనుమంతునిపాడు: మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు

హనుమంతునిపాడు: వర్షాధార ప్రాంతాల్లోని రైతులకు రైతు భరోసా కేంద్రాల ద్వారా 50 శాతం రాయితీతో రైతులకు వ్యవసాయ పనిముట్లు అందజేస్తామని జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాసరావు, కనిగిరి డివిజన్ వ్యవసాయ సంచాలకులు కేవీ రమణ అన్నారు. శుక్రవారం వేములపాడు రైతు భరోసా కేంద్రంలో మాట్లాడుతూ చిరు ధాన్యాల సాగుకు సంబంధించి పనిముట్లు 50 శాతం రాయితీతో అందచేస్తామన్నారు. ఏఓ కేవీ రమణ, వీఏఓ గోపిక్రిష్ణ, వీఏఏలు కొండలు తదితరులు పాల్గొన్నారు.

కాటావారి కుంట అభివృద్ధి పనులు ప్రారంభం

జరుగుమల్లి: మండల పరిధిలోని తూమాడులో కాటావారికుంట కట్ట బలోపేతం, పూడిక తీత పనులను శుక్రవారం సర్పంచ్ వాసా విజయలక్ష్మి నారాయణ రెడ్డి ప్రారంభించారు. కుంటలో అభివృద్ధి పనులను ఏబీసీ సంఘం ఆధ్వర్యంలో సెర్ప్ ఐటీసీ ఎంఎస్ వారి సహకారంతో పనులు జరుగనున్నాయి. తాగునీటితో పాటు 58 ఎకరాల భూమికి సాగు నీరు, భూగర్భ జల మట్టం కూడా పెరుగుతుందని గ్రామస్తులు తెలిపారు. ఉప సర్పంచ్ చిన కోటిరెడ్డి, సెర్ప్ ఇంజినీరు కొండలరావు, షేక్ మీరామొద్దీన్, వీఆర్ఓ శివకుమారి, సచివాలయ కార్యదర్శి మౌనిక పాల్గొన్నారు.